క్లుప్తంగా

'పోడు రైతులకు' రుణాలివ్వాలి



వర్ని:(చందూర్): పోడు పట్టాలు పొందిన రైతులకు బ్యాంకుల ద్వారా క్రాప్ లోన్లు ఇప్పించాలని చందూర్ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అంబర్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు జెడ్పీటీసీ తెలిపారు. వైస్ ఎంపీపీ అన్నగోని దశగౌడ్, తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌లు అందించండి



నవీపేట: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే అందించాలని విద్యార్థి జనసేన రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి, వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. నాయకులు శ్రీనివాస్, లత, సునీత, సుమలత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



వర్ని: ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు వర్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. నాయకులు నన్నేసాబ్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్లాట్లను కొనుగోలు చేయొద్దు



బాల్కొండ: మండల కేంద్రంలో సర్వే నంబరు 1311/అ భూమిలో ఏర్పాటు చేసిన ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయవద్దని బాల్కొండ పంచాయతీ అధికారి రజనీకాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆ భూమిలో హద్దురాళ్లను ఏర్పాటు చేశారు. ఈ భూమిలో లే అవుట్ లేకుండా ప్లాట్లను ఏర్పాటు చేశారన్నారు. ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇంటి నిర్మాణం కోసం జీపీ నుంచి ఎలాంటి అనుమతివ్వబడదన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



బాల్కొండ: పద్మశాలీల శంఖారావం కార్యక్రమ వాల్‌పోస్టర్లను శుక్రవారం సంఘ సభ్యులు ముప్కాల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల 3న హైదరాబాద్‌లో నిర్వహించే పద్మశాలీల శంఖారావం కార్యక్రమానికి పద్మశాలీలు తరలిరావాలని కోరారు. సంఘ ప్రతినిధులు చిల్క గోపాల్, అరుణ్, రఘువీ, వెంకటరమణ, శ్రీమాన్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



వేల్పూర్: మండలంలోని అమీనాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తరపున విద్యార్థి, నిరుద్యోగ యువతతో కలిసి పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీరడిభాగ్య, లింగాగౌడ్, భాజన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాల్కొండ: మండల పరిధిలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, లింగాగౌడ్, వెంకటేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

- బాల్కొండలో ఈనెల 16న మంత్రి ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన
- పదిరోజుల్లోనే ప్రారంభించిన అధికారులు



బాల్కొండలో రోడ్డుపై తవ్వకాలు చేపడుతున్న సిబ్బంది

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రం నుంచి కిసాన్‌నగర్ వరకు 2 కోట్ల నిధులతో చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు వెడల్పు పనుల కోసం ఈ నెల 16న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పది రోజుల్లోనే పనులు ప్రారంభయ్యాయి. దీంతో రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకే బాల్కొండ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేశారు. బాల్కొండ మండల కేంద్రంలో ముగిసిన చోటు నుంచి కిసాన్‌నగర్ ప్రారంభం వరకు రోడ్డును నాలుగు లైన్లు చేయడంతోపాటు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. దీంతో పనుల వేగంగా సాగుతున్నాయి. రోడ్డు వెడల్పులో ఉన్న వంతెన పనులు, రోడ్డు తవ్వకాల పనులు సాగుతున్నాయి.

సేఫ్టీ లేకుండానే..

ప్రస్తుతం ఉన్న పాత జాతీయ రహదారి 44కు ఇరువైపులా రోడ్డు వెడల్పు కోసం తవ్వకాలు చేపడుతున్నారు. కానీ ఎలాంటి రక్షణ లేకుండ తవ్వకాలు చేపట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు ప్రయాణికులు వాహనాల మీద వెళ్తున్నారు. మరోవైపు ప్రొక్లెయిన్‌తో తవ్వకాలు జరుగుతున్నాయి. కానీ సంబంధిత అధికారులు రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండనే పనులను సాగిస్తున్నారు. పెద్ద పెద్ద వాహనాలతో కాంక్రీట్ వేస్తున్నారు. కానీ రోడ్డుపై ప్రయాణికులను గైడ్ చేయుటకు ఒక్కరు కూడ ఉండటం లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికాయులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

అవినీతి పాలనను అంతమొందించాలి



బీజేపీలో చేరిన యువకులతో సంజీవరెడ్డి

నందిపేట్: రాష్ట్రంలో కుటుంబ పాలన ద్వారా జరుగుతున్న అవినీతి పాలనను అంతమొందించాలని మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. బీజేపీ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాలని, బూత్‌ల వారీగా కొత్త వారిని చేర్చాలని అన్నారు. పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి రాజకీయ సన్యాసం పక్క అని అన్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి వీడ్కోలు పార్టీ అని అన్నారు. అనంతరం నందిపేట్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, గంగారం, పాలెపు రాజు, శ్రీనివాస్, చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



బోధన్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మహారాష్ట్రలోని పండరీపూర్ బీజేపీ ఎమ్మెల్యే సమాధాన్ మహాదేవ్ ఔతాడే సూచించారు. మండలంలోని పెగడాపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సుధాకర్ చారి, నరసింహారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు



ప్రజలతో మాట్లాడుతున్న ముత్యాల సునీల్ రెడ్డి

మోర్తాడ్/భీమ్‌గల్: తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలం గోనుగొప్పుల గ్రామంలో శుక్రవారం పల్లెపల్లెకు కాంగ్రెస్, గుండెగుండెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, వాక మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన ఎరుకల సంఘం సభ్యులు శుక్రవారం ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫసల్ బీమా అమలు చేస్తే రైతులకు లబ్ధి



మోర్తాడ్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేసి ఉంటే రైతులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదని కర్ణాటక రాష్ట్రం నిప్పని బీజేపీ ఎమ్మెల్యే శశికళ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె భీమ్‌గల్‌లో కార్యకర్తలతో మాట్లాడారు. కేంద్రం ఎన్నో పథకాలను అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రజలకు అందించడం లేదన్నారు. ఫలితంగా అనేక మంది నష్టపోతున్నారని చెప్పారు. నాయకులు పెద్దోల్ల గంగారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, మల్కన్నగారి మోహన్, నిమ్మల శ్రీనివాస్, మహిపాల్, యోగేశ్వర్ నర్సయ్య, శ్రీనివాస్, మధు, లక్ష్మన్‌గౌడ్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులు చెల్లించండి



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో ప్రజలు నిర్మించుకున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు ఖలీం డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయ అధికారి శ్రావణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పులు తెచ్చి లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేశారని, కొందరు బిల్లులు రాకపోవడంతో నిర్మాణాలు సగంలోనే నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బిల్లులను చెల్లించి ప్రజలను ఆదుకోవాలన్నారు. నాయకులు వహీద్, ఇనాయత్ అలీ, బదు, మహిళలను పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



బోధన్: మున్సిపాలిటీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఆర్‌సీ బకాయి వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు పట్టణంలో ర్యాలీ, ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి నెల మొదటి వారంలోనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. నాయకులు మల్లేష్, శంకర్‌గౌడ్, సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



రెంజల్(బోధన్): మండలంలోని దండిగుట్ట జీపీ నూతన భవన నిర్మాణ పనులకు శుక్రవారం సర్పంచ్‌తో పాటు ఎంపీడీవో శంకర్ భూమిపూజ నిర్వహించారు. రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం దిమ్మెకు..



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లో శివాజీ విగ్రహం దిమ్మె నిర్మాణానికి శుక్రవారం నాయకులు భూమి పూజ చేశారు. శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గోపికిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, కౌన్సిలర్ దూప్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు.

నియామకం

వర్ని: వర్ని మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా జలాల్పూర్ గ్రామానికి చెందిన శంషుద్దీన్ నియమితులయ్యారు. జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

వర్ని తహసీల్దార్‌గా నారాయణ

వర్ని: మండల తహసీల్దార్‌గా నారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పనిచేసిన విటల్ పదోన్నతిపై బోధన్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు.

తహసీల్దార్‌కు సన్మానం

వేల్పూర్: వేల్పూర్ తహసీల్దార్ నాగార్జునను శుక్రవారం సర్పంచులు సన్మానించారు. ఏనుగు గంగారెడ్డి, సొడ రమేష్, ఆరె నితీష్‌కుమార్, క్లైరి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటగిరికి హోంమంత్రి రాక

రుద్రూర్: కోటగిరిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి నేడు రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ రానున్నట్లు మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఏటీఎం ప్రారంభం

మోర్తాడ్: మోర్తాడ్‌లోని సహకార బ్యాంకు ఆవరణలో శుక్రవారం ఏటీఎంను ఎన్‌డీసీసీబీ డైరెక్టర్‌లు నాగంపేట్ శేఖర్‌రెడ్డి, మోత్కు భూమన్న ప్రారంభించారు. జెడ్పీటీసీ బద్దం రవి, బద్దం అశోక్‌రెడ్డి, నవీన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులు మంజూరు



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నిర్మాణానికి ఎంపీ అర్వింద్ ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 4.95 లక్షలు మంజూరు చేసినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన చౌట్‌పల్లిలో ముదిరాజ్‌లకు నిధుల మంజూరు ఉత్తర్వును అందజేశారు. రాజేశ్వర్,రాజేశ్,గంగాధర్,అరుణ్,సాగర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాబావుసాఠే జయంతి



బోధన్: మహారాష్ట్ర ప్రాంత అణగారిన వర్గాల ప్రజల గొంతుక అన్నాబావు సాఠే జయంతి వేడుకలను శుక్రవారం మండలంలోని కొప్పర్గ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో–ఆర్డినేటర్ డల్లా సురేష్, మాజీ సర్పంచ్ ఖలీల్ పటేల్, ఎమ్మార్పీ, ఎంఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవీపేట: ఈనెల 26 నుంచి రెండు రోజుల పాటు జరిగే ప్రత్యేక ఓటు హక్కు నమోదులో నూతన ఓటర్లు పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ధన్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండబోయే యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు, రేపు గ్రామసభలు

బాల్కొండ: ముప్కాల్ మండల పరిధిలో ఈజీఎస్ సామాజిక తనిఖీపై శని, ఆదివారాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలను నిర్వహించాలని ముప్కాల్ ఎంపీడీవో దామోదర్ ఒక ప్రకటనలో సూచించారు. శనివారం నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల్, కొత్తపల్లి, ఆదివారం ముప్కాల్, నల్లూర్, వేంపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలన్నారు.

నేడు మాస్ ప్లాంటేషన్..

ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం మాస్‌ప్లాంటేషన్‌లో భాగంగా పునరుజ్జీవన పంపు హౌజ్ వద్ద మాస్ ప్లాంటేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో మాస్ ప్లాంటేషన్ నిర్వహిస్తున్నట్లు బాల్కొండ ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు.

కల్లూర్‌లో ఇండ్ల స్థలాల పరిశీలన

రుద్రూర్: పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో నిరుపేదలకు పంపిణీ చేయడానికి ఇళ్ల స్థలాలను శుక్రవారం బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ పరిశీలించారు. తహసీల్దార్ సాయిలు, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ రామిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు , నాయకులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



ఆర్మూర్‌లో వాయినాలను అందజేస్తున్న మహిళ



రుద్రూర్‌లో వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న భక్తులు



చిక్కడపల్లిలో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/భీమ్‌గల్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఆర్మూర్, రుద్రూర్, కోటగిరి, పొతంగల్, భీమ్‌గల్ సహా పలు మండలాలు, గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంధువులను, స్నేహితులను పిలిచి పసుపు రాసి, వాయినాలు అందజేశారు. శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు ఉంటాయని పురోహితులు తెలిపారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకల అభిష్టాలు, నెరవేరుతాయని, నిత్య సుమంగళిగా వర్ధిల్లుతామని నమ్ముతూ స్త్రీలు ఈ వ్రతాన్ని చేస్తారని వివరించారు.



భీమ్‌గల్‌లోని సరస్వతి విద్యామందిర్‌లో..

అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



కోటగిరిలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

రుద్రూర్: బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలు అడిగిన పనులన్ని పూర్తి చేశానని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆశీర్వదించాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరారు. కోటగిరిలో శుక్రవారం ఆయన పర్యటించి, వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. గృహలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన అందరికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆర్డీవో రాజాగౌడ్, ఎంపీపీ సునీత శ్రీనివాస్‌రావ్, జెడ్పీటీసీ శంకర్ పటేల్, బీఆర్‌ఎస్ సెగ్మెంట్ కన్వీనర్ పోచారం సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు



దుబ్బతండాలో విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

నవీపేట/ఎడపల్లి: బీజేపీ నాయకులు శుక్రవారం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎడపల్లి మండలం జానకంపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీజేపీ నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవీపేట, ఎడపల్లి మండలాల్లో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

నిజాంషుగర్స్ సమస్యపై నిర్లక్ష్యం వీడాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

బోధన్: ఎన్డీఎస్ఎల్ (నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్) సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని పూర్వవైభవం తెస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 21వ రోజు కొనసాగాయి. సీపీఎం జిల్లా ప్రతినిధులు కార్మికుల దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ తెరిపించకపోతే కేంద్రం నుంచి నిధులు తెచ్చి పునరుద్ధరిస్తానని ఎంపీ అర్వింద్ ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. నాయకులు గంగాధరప్పా, యేశాల గంగాధర్, శంకర్‌గౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

సీఎం, స్పీకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



రుద్రూర్/రెంజల్(బోధన్): రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగులకు ఆసరా ఫించన్ రూ.4016కు పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. రెంజల్ మండలంలోని బాగేపల్లిలోనూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	కోక్ (తెలుగు) – 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్-2 –	గాండీవధారి అర్జున – 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3 –	జైలర్ (తెలుగు) – 11.35, 3.00, 6.25, 9.50
స్క్రీన్-4 –	బెదురులంక-2012(తెలుగు)- 12.35 6.50 10.00 బాయ్స్ హాస్టల్(తెలుగు)-3.45